నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు | నంద్యాల

గురువారం | 30 జనవరి 2025 | పేజీలు 8

### మాదకద్రవ్యాల నియంత్రణకు

# పటిష్టచర్యలు చేపట్టండి



జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి


**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మాదకద్రవ్యాల జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ మంద జావలి ఆల్ఫోన్సా, డీఆర్వో రామునాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మిగతా 2లో

### సిబ్బంది లేక పడకేసిన

# గ్రామ సచివాలయాలు

**పెద్దకడుబూరు, మేజర్ న్యూస్:** వివిధ కారణాలను చూపి తక్కువ శాతం సిబ్బంది విధులకు హాజరవు తుండటంతో పెద్దకడబూరు మండలంలోని గ్రామ సచివాలయాలు వెలవెలబోతున్నాయి. సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరవేసేందుకు గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాల వ్యవస్థ గడచిన రెండు మూడేళ్లుగా అస్తవ్యస్తంగా తయారవుతూ వస్తుంది. మండలంలో 20 పంచాయతీలకు గాను 18గ్రామ సచివాలయాలు మిగతా 2లో

- మండలంలో 18 గ్రామ సచివాలయాలకు గాను 109 మంది సిబ్బంది..
- రకరకాల కారణాలతో అటు ఇటుగా విధులకు 70 మంది మాత్రమే హాజరవుతున్న వైనం
- పనులు జరగక తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రజలు
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్ల బోసిపోతున్న సచివాలయాలు





సచివాలయంలో సిబ్బంది లేక ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

సచివాలయం ముందు అధికారుల కోసం ఎదురు చూస్తున్న బాధితులు

### గత ప్రభుత్వంలో

# ఆర్థిక వ్యవస్థ దివాలా

- రూ.10 లక్షల కోట్ల అప్పు.. ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు..వడ్డీ
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర మంత్రి ఫరూక్



రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** గడిచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ.22వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం తన క్యాంపు కార్యాల యం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాదికి రూ.71వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాలని ఇవి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారిందన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేసిన అప్పులు రూ.8లక్షల కోట్లు,విలాసాలు, జల్సాలకు రూ.19,871 కోట్లుగా ఉన్నాయని దీనితో ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి గుదిబండలా మారాయన్నారు. ఇవి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారిందన్నారు. జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి రూ.1.40లక్షల కోట్లు ఉన్నాయని ఈస్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టలేదన్నారు.రేషన్‌బియ్యంలో దోపిడీ రూ.7వేల 5కోట్లు, సచివాలయాలకు వైసీపీ రంగులు వేసేందుకు తొలగించేందుకు రూ.3వేల కోట్లు అన్నారు. జగన్ సెక్యూరిటీ ఖర్చు రూ.వెయ్యి కోట్లు అన్నారు. ఐదేళ్ళలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రూ.8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని వివరించారు. దీనివల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ దివాలా మిగతా 2లో

### దేశ వ్యాప్తంగా అన్ని మతాల వారు

# సోదరభావంతో మెలగాలి

- అన్ని వర్గాల పేదవర్గాల విద్య కోసం కృషి చేసిన ఘనత సీఎందే
- ఐటీ రంగాన్ని అభివృద్ధి పరిచింది చంద్రబాబే
- మైనార్టీల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తా..
- ప్రభుత్వ సలహాదారుడు షరీఫ్ ఆధ్వర్యంలో దస్తగిరి స్వామి ముఖద్వారం ప్రారంభం



మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారుడు షరీఫ్

### క్రీడలు జీవితంలో

# అధిక ప్రాధాన్యత పోషిస్తాయి

- క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రోత్సాహం
- ఉద్యోగావకాశాలలో 3 శాతం రిజర్వేషన్
- రాష్ట్ర రవాణా,యువజన క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి




క్రీడా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

### శ్రీశైలంలో టూరిజం శాఖ

# ఉన్నత స్థాయి సమావేశం



మిగతా 2లో

సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

# ఇద్దరూ..ఇద్దరూ..

మిగతా 5లో

# ప్రతి రైతును ఆదుకుంటాం..

మిగతా 8లో

# సిబ్బంది లేక పడకేసిన గ్రామ సచివాలయాలు

(మొదటి పేజి తరువాయి)

ఉండగా.. అందులో 109 మందిదాకా ఉద్యోగులు తమ విధులను నిర్వహించాల్సింది ఉంది. అయితే ఇందు లో డిప్యూ టేషన్, మెటర్నరీ సెలవులపై వెళ్లగా, మరికొందరు దీర్ఘకాల సెలవులపై, ఇంకొందరు రకరకాల కారణాల పేరుతో విధులకు దుమ్మా కొట్టడంతో ప్రభుత్వ సేవలు సరిగా అందక గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం అటుఇటుగా 60 నుంచి 70మంది మాత్ర మే గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. దీంతో పలు సచివాలయాలలో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. 13మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఉండగా, అందులో 8 మంది కార్యదర్శులు ఆయా సెలవులు పెట్టి వెళ్లడంతో మిగతా 5మంది పంచాయతీ కార్యదర్శులపైన పని భారం పడినట్లయ్యింది. అయా గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం సచివాలయాలకు వెళ్లితే.. అక్కడ డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ అందుబాటులో లేకపోవడం వలన ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. అధిక వ్యయప్రయాసాలకోర్చి మండల కేంద్రానికి చేరుకొని అక్కడ సంబంధించిన అధికారులతో తమ పనులను చేయించుకుంటున్నట్లు ప్రజలు వాపోతున్నారు. అలాగే మండలానికి గత రెండు మూడు సంవత్సరాలుగా రెగ్యులర్ ఎంపి డిఓ లేకపోవడం, ఇంచార్జ్ ఎంపిడిఓనే కొనసాగడం వల్లన ఈ అలసత్వానికి కారణాలుగా తెలు స్తోంది. ఉన్నతాధికారులు పర్యవేక్షణలేక గ్రామ సచివాలయాలను పూర్తిగా గాలికొదిలేశారన్న ఆరోప ణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పకడ్బందీగా పర్యవేక్షణ చేసి సచివాలయ వ్యవస్థను గాడిలో పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**ఎంపీడీవో వివరణ :**

పెద్దకడుబూరు మండలంలో గ్రామ సచివాలయాలలో సిబ్బంది లేక వెలవెలబో తున్న విషయంపై మండల ఎంపిడిఓ జయరాముడును మేజర్ న్యూస్ రిపోర్టర్ వివరణ కోరగా.. 8 మంది పంచాయతీ కార్యదర్శిలు రెండు నెలల నుండి దీర్ఘకాలిక సెలవులో ఉన్నారు. సచివాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయల్లో కొంత సిబ్బంది కొరత వేదిస్తున్న మాట వాస్తవం. మరి కొందరు డిప్యూటేషన్ పై వెళ్ళడం జరిగిందని ఆయన సమాధానమిచ్చారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టండి

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళికబద్ధంగా సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరిధిలో డి అడిక్షన్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిజిహెచ్ సూపరింటెండెంట్, వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలోని 1957 పాఠశాలలు, 49కళాశాలలు, 196 ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యాసంస్థల విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణకు కళాశాల సిబ్బంది పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఫ్యాక్టరీలలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు పనిచేస్తున్నారని గంజాయి ఇతర మాదకద్రవ్యాలను ఫ్యాక్టరీల్లోకి అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 800 మెడికల్ దుకాణాలున్నాయని డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా నిద్రమాత్రలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోలర్‌ను కలెక్టర్ ఆదేశించారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని శైవక్షేత్రాలలో సాధువులు, స్వాములు మాదకద్రవ్యాలు వినియోగించే అవకాశం ఉందని వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలు ఉన్నాయని బయటి రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికుల నుంచి మాదకద్రవ్యాలను రవాణా అయ్యే ప్రమాదం ఉందని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 9.63 లక్షల హెక్టార్ల భూముల్లో 3.60లక్షల హెక్టార్లలో దాదాపు 33శాతం అటవీ భూములతో పాటు నాగర్‌కర్నూలు, గద్వాల, ప్రకాశం, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల సరిహద్దుల్లో ఉన్నాయని ఆయా ప్రాంతాల నుంచి మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు నిఘా ఉంచాలన్నారు. అలాగే 8 జాతీయ రహదారులు అనుసంధానం కావడం వల్ల జిల్లాకు సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు. అన్ని శాఖల సహకారంతో పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో సెబ్ సూపరింటెండెంట్ రవికుమార్, నంద్యాల ఆత్మకూరు ఆర్డీవోలు విశ్వనాథ్, నాగజ్యోతి, అధికారులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, KOYYA NAGARAJU ALIAS KOYYA NAGA CHENNA KESHAVA S/o KOYYA CHENNA KESHAVULU, R/o H.No:28-120, Indhira Nagar, Noonepalli, Nandyal Town, Nandyal Dist, A.P. 518501, have by state that I have changed my name KOYYA NAGARAJU ALIAS KOYYA NAGA CHENNA KESHAVA (OLD NAME) to KOYYA NAGA CHENNA KESHAVA RAJ (NEW NAME) and also known as KOYYA NAGA CHENNA KESHAVA RAJ for all purposes. for all future purposes.

**CHANGE OF NAME**

I, MALA RAJESH BABU S/o MALE SWAMIDAS, R/o H.No:26-386-F, M.S.Nagar, Nandyal Town, Nandyal Dist, A.P. INDIA. 518501, I have changed my name MALA RAJESH BABU(OLD NAME) to MALE RAJESH BABU (NEW NAME), S/o MALE SWAMI-DAS. Henceforth I shall be known as MALE RAJESH BABU for all purpose

### క్రీడామైదానం అభివృద్ధికి

# నిధులు కేటాయించాలి

**పత్తికొండ, మేజర్ న్యూస్:** పత్తికొండ కళాశాల, పాఠశాల క్రీడా మైదానం అభివృద్ధికి నిధులు కేటాయించాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్ కోరారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ షాప్ ఛైర్మన్ రవి నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పత్తికొండలో కళాశాల, పాఠశాల క్రీడలు జరిగేటప్పుడు యువక్రీడాకారులకు ఉదయం, సాయంత్రం క్రీడాశిక్షణ ఇవ్వడానికి కెవికె స్టేడియంకు పాత కోచ్‌ను శాశ్వతంగ నియమించాలన్నారు.

# క్రీడలు జీవితంలో అధిక ప్రాధాన్యత పోషిస్తాయి


జెండా వందనం చేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మానవ దైనందిన జీవితంలో క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు బుధవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల మైదానంలో 28వ జూనియర్ నేషనల్ సెపక్‌తక్రా చాంపియన్ షిప్ వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ తదితర ఒలింపిక్ క్రీడలకు ప్రభుత్వంతో పాటు అనేక క్రీడా సంఘాలు కూడా ప్రోత్సాహం ఇస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల చిత్తశుద్ధితో ఉందని వచ్చే నాలుగు సంవత్సరాల్లో ఆంధ్రరాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించి తోడ్పాటును అందించాలన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ప్రభుత్వ ఉద్యోగాల్లో మూడు శాతం రిజర్వేషన్ కల్పిస్తుందంటే క్రీడల పట్ల ఎంత ప్రాధాన్యతనిస్తుందో అర్థం చేసుకోవాలని మంత్రి వివరించారు. దేశవ్యాప్తంగా వచ్చిన క్రీడాకారులకు అన్ని రకాల మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసిన జిల్లా స్పోర్ట్స్ సంఘాలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల పట్టణంలో జాతీయస్థాయిలో ఏర్పాటు చేసిన సెపక్‌తక్రా చాంపియన్ షిప్ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈసమావేశంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి, జిల్లా రవాణా అధికారి ఐశ్వర్యారెడ్డి, రామకృష్ణా విద్యాసంస్థల వ్యవస్థాపకుడు రామకృష్ణారెడ్డి, సెపక్ తక్రా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


క్రీడాకారుల మార్చ్‌ఫాస్ట్‌ను స్వాగతిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

# గత ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ దివాలా

(మొదటి పేజి తరువాయి)

తీసిందన్నారు. ప్రతి దానిలో ఆశ్రితపక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారన్నారు. టీడీఆర్ బాండ్లు, స్మార్ట్‌మీటర్ల కొనుగోళ్లు, చివరకు రేషన్ బియ్యంలో కూడా చేతివాటం చూపారన్నారు. లిక్కర్ కమిషన్ రూ.1,05,000కోట్లు, అసైన్డ్ భూముల కుంభకోణం రూ.లక్షల కోట్లు అన్నారు ఇది నేటి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండగా తయారైందన్నారు. మద్యం షాపుల్లో ఎలుకలు పట్టడానికి అయిన ఖర్చు రూ.1.36కోట్లు, ప్యాలెస్ ముందు రోడ్డు నిర్మాణం కోసం ఖర్చు రూ.5కోట్లు, జగన్ జమానాలో ఎగ్‌పఫ్‌లు తినడానికి అయిన ఖర్చు రూ.3.6కోట్లు అన్నారు. మొత్తం రూ.19,871.35కోట్లు అన్నారు.

# దేశవ్యాప్తంగా అన్నిమతాల వారు సోదరభావంతో మెలగాలి


దర్గా ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ సలహాదారుడు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** చిన్న గ్రామమైన వగరూరు గ్రామంలో హిందూ, ముస్లింలు సోదర భావంతో కలిసి మెలిసి ఉన్నట్లుగా దేశంలో, రాష్ట్రంలో అన్ని మతాల వారు సోదరభావంతో సమైక్యతతో కలిసి ఉండాలని ప్రభుత్వ సలహాదారుడు అహ్మద్ మహ్మద్ షరీఫ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వగరూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన దస్తగిరి స్వామి ముఖద్వారాన్ని మాజీ ఎమ్మెల్సీ రిటైర్డు ఐజి మహ్మద్ ఇక్బాల్, టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు పన్నాగ వెంకటేష్ స్వామి, నాయకులు నరవ రమాకాంత్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముస్లీం హిందూవుల ఐక్యతకి నాంది పలికే సాంప్రదాయం ఏదైతే వగరూరు గ్రామంలో భాగంగా దస్తగిరి స్వామి ముఖద్వారం నా చేతుల మీదుగా ప్రారంబించడం ఇది ఒక మంచి పరిణామన్నారు. అన్నివర్గాల పేదవర్గాల విద్య కోసం కృషి చేసిన ఘనత సీఎందే అని అన్నారు. ఐటీ రంగాన్ని అభివృద్ధి పరిచింది చంద్రబాబేనని రాష్ట్ర అభివృద్ధి టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమౌతుందని అన్నారు. మైనార్టీల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తా అని అన్నారు.

# శ్రీశైలంలో టూరిజం శాఖ ఉన్నత స్థాయి సమావేశం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** పర్యాటక అనుభవాన్ని పెంపొందించడానికి భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎ.విద్యావతి ఆధ్వర్యంలో శ్రీశైలం లో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. పర్యాటక మేనే జింగ్ డైరెక్టర్ ఆమ్రపాలి,నంద్యాల జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, దేవస్థానం ఈవో శ్రీని వాసరావు, ఇతర జిల్లా పరిపాలన ప్రతినిధులతో సహా కీలక అధికారులతో జరిగిన సమావేశంలో శ్రీశైలాన్ని సందర్శించే పర్యాటకుల అనుభవాలను మెరుగుపరిచేందుకు చర్చించారు.

# మనిషి రోజువారి జీవితం గణితంతోనే ప్రారంభం అవుతుంది

**శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల ఛైర్మెన్ సుధాకర్**

**శ్రీ సంకల్ప్ ఒలంపియాడ్ పాఠశాలలో మాథ్‌ఫ్యెషన్ కార్యక్రమం**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని సంజీవనగర్ లో ఉన్న శ్రీ సంకల్ప్ ఒలంపియాడ్ పాఠశాలలో బుధవారం మాథ్యాష్యన్ కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ , తిమ్మాపురం మోడల్ స్కూల్ హెడ్మాస్టర్ , సీనియర్ మ్యాథ్స్ టీచర్ పీర్ భాష ముఖ్యఅతిధులుగా హాజరై ప్రదర్శనలు తిలకించారు. ఇందులో భాగంగా పాఠశాల లో విద్యార్థులు చక్కటి ప్రదర్శనా పటిమలతో పలు ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగింది. ఇందులో భాగంగా వివిధ వినూత్న ఆటలతో కూడిన మ్యాథ్స్ కు సంబంధించి పలు ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఇందులో డైస్ గేమ్స్, ఫైండింగ్ నెంబర్, మెమోరీ గేమ్స్, కనెక్టివ్ గేమ్స్ ఇవే కాక ట్రిగనామెట్రీ, ఆల్జీబ్రా, జామెంట్రీ, ఎడిషన్ ,సబ్ట్రాక్షన్ సంబంధించి పలు వర్కింగ్ మోడల్స్ ప్రదర్శనను ఇవ్వటం జరిగింది. శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులను పరిశీలించి సదరు విద్యార్థులను ప్రశంసించారు. మానవ నిత్యజీవితంలో గణితం ప్రముఖ పాత్ర వహిస్తుందని మనిషి రోజువారి జీవితం గణితంతోనే ప్రారంభం అవుతుందని చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల నందు విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ యొక్క కార్యక్రమము నందు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం,పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గంతో మార్కెట్ యార్డు అభివృద్ధి కి కృషి చేస్తా...

**ఆలూరు,మేజర్ న్యూస్ :**

ఆలూరు మార్కెట్ యార్డును త్వరలో నియమించబోయే నూతన పాలకవర్గంతో కలిసి అభివృద్ధి చేస్తామని ఆలూరు మార్కెట్ యార్డు కార్యదర్శి సునీత తెలిపారు. బుధవారం వారు కార్యాలయంలో మాట్లాడుతూ వారం మార్కెట్ లో వచ్చే ఆదాయం ఎంతవరకు సరిపోవడం లేదని ఒక జంతువుకు వంద రూపాయల ప్రకారం పన్ను వసూలు చేస్తున్నామని అన్నారు. గతంలో మార్కెట్ యార్డు అవరణం నందు షాపింగ్ కాంప్లెక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు రాగా నిధులు లేక ఆగిపోయాయని అన్నారు. నూతన పాలకవర్గం సహాయంతో 10 షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణనాలకు పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు.

# రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన



రోడ్డు భద్రతా విద్యార్థుల ర్యాలీని ప్రారంభిస్తున్న డీటీవో ఐశ్వర్యరెడ్డి, ఎంవీఐ శ్రీకాంత్, ఏఆర్ అధనపు ఎస్పీ చంద్రబాబు, ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ (డీటీవో) ఐశ్వర్యరెడ్డి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎంవీఐ శ్రీకాంత్, ఏఆర్ అధనపు ఎస్పీ చంద్రబాబు, ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తాలు అన్నారు. బుధవారం రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఏఎస్పీ ఎం.జావళి అల్ఫోన్స్ సూచనలతో రోడ్డు భద్రతపై రామకృష్ణా డిగ్రీ కళాశాల, నేషనల్ జూనియర్, డిగ్రీ కళాశాల, న్యూక్లియస్ జూనియర్ కళాశాల, వెంకటేశ్వర జూనియర్ కళాశాల, సీఎంఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఆర్‌ఈపీఎల్ సహకారంతో నిర్వహించారు. అనంతరం సుమారు 600 మంది విద్యార్థులతో పద్మావతినగర్ ఆర్చీ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పరచారు. ఈ సందర్భంగా డీటీవో, ఎంవీఐలు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు కలిగిన వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయరాదని అన్నారు. వాహనదారులు, పాదాచారులు రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తగా ఉండాలని వివరించారు. గుడ్ సమారిటన్ లాపై అవగాహన కల్పించి, ప్రమాద స్థలంలో ఉన్న వారు బాధితులకు సహాయపడేందుకు భయపడాల్సిన అవసరం లేదని సూచించారు. ఆర్‌ఈపీఎల్ ప్రతినిధి మదన్‌మోహన్, టోల్ ప్లాజా అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రాలేదని యువకుడు ఆత్మహత్య



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన తంబళి మల్లేష్ కుమారుడు తంబళ రంగస్వామి వయస్సు (30)అనే యువకుడు బుధవారం చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెద్దకడుబూరు పోలీసులు మృతుని బంధువులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దకడుబూరు గ్రామానికి చెందిన తంబళ రంగస్వామి భార్య రాధమ్మకు గత నాలుగేళ్లనుంచి భార్య భర్తలు మధ్య తరచూ గొడవలు పడుతుండేవారని తెలిపారు. అయితే గత సంవత్సరం నుండి భర్తతో గొడవ పడి భార్య తన పుట్టిన ఇంట్లోనే ఉంటూ అక్కడ ఉండేదని తెలిపారు. అయితే తనభార్య కాపరానికి రాలేదని మనస్తాపం చెందడం మరోవైపుమెలలు వ్యాధితో తీవ్ర మైన నొప్పులు భరించలేక బుధవారం ఉదయం పెద్దకడుబూరు గ్రామానికి వసమీపంలో ఉన్న తుంగభద్ర దిగువ కాలువ ప్రక్కన ఉన్న తన సొంత పొలంలో ఉన్న చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బంధువులు. భార్య రాధమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె సంతానం కల్గి ఉన్నారు.

# మహిళలపట్ల జరిగే నేరాలపై అవగాహన



**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దొడ్డిబెళగల్ గ్రామంలో డియస్‌పి ఉపేంద్రబాబు సందర్శించారు. ఈసందర్భంగా గ్రామంలో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపట్ల జరిగే నేరాలు, ఫ్యాక్షన్‌గొడవలు వంటివాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కష్టపడి ఏదో కొద్దిపాటి డబ్బును సంపాదించుకొని వారి అకౌంట్‌లో దాచుకున్న డబ్బును మాయమాటలు చెప్పి దోచుకోవడం జరుగుతూనే ఉందన్నారు. ఈ మాయమాటలుచెప్పి డబ్బులు కాజేసేవారు సైబర్ నేరాగాళ్ళను నమ్మవద్దన్నారు. అలాగే మహిళలపై కూడా లైంగిక దాడులు జరుగుతున్నాయని, మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించడం జరిగింది. ముఖ్యంగా ఫ్యాక్షన్ గొడవలకు వెళ్ళి కుటుంబాలను నాశనం చేసుకోవద్దని వారు తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ప్రశాంతంగా జీవించాలి ఇలాంటి గొడవలకు వెళ్ళవద్దని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ మంజునాథ్, యస్ఐ చంద్రమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

# వంటపాత్ర డేగిసా విరాళం



**హొళగుంద,మేజర్‌న్యూస్:** హొళగుంద మండలం దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి ప్రసిద్ధ క్షేత్రంలో భక్తులకు పాయసం వంటను వండడానికి ఆదోనికి చెందిన వ్యాపారస్తుడు చౌడప్ప ఒకటిన్నర క్వింటాల్ వంటను వండే డెగ్సిని బుధవారం విరాళంగా ఇచ్చారు.దేవాలయానికి అమావాస్య పర్వదినంతో పాటు స్వామి వారం ఆదివారం కూడా భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు.భక్తుల కోసం అన్నప్రసాదం కమిటి సభ్యులు వండి భక్తులకు అందిస్తారు.దాన్ని దృష్టిలో ఉంచుకుని దాత డెగ్సిని కమిటి సభ్యులకు అందించారు.అమావాస్య సందర్భంగా కమిటితో పాటు దాత కూడా అన్నప్రసాదంకు సహకారం అందించారు.దింతో కమిటి సభ్యులు దాతకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కమిటి సభ్యులు మల్లయ్య,తిమ్మయ్య, దాక్యా,మాజీ ఎంపిటిసి నర్సానాయక్,రాజశేఖర్‌గౌడ,బోయ మల్లికార్జున పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా యుగంధర్



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** విశాఖ పట్నంలో జరిగిన ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాస భలలో నంద్యాల జిల్లా నందికొట్కూరు శాఖకు చెందిన ఏబీవీపీ నాయకుడు యుగం ధర్‌ను నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్ను కున్నట్లు యుగంధర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏబీవీపీ నిరంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల పక్షాన పోరాడుతుందని అన్నా రు. నాపై నమ్మకంతో రాష్ట్ర కార్య వర్గ సభ్యుడిగా ఎన్నుకున్నందు కు రాష్ట్ర నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మెల్యే కోట్ల చొరవతో మంచినీటి బోరు



**డోన్, మేజర్‌న్యూస్:** డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి చొరవతో మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో మంచినీటి బోరును అధికారులు వేయించడం పట్ల గ్రామస్తులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు మంచినీటి సమస్య తో పడుతున్న ఇబ్బందులను గ్రామ టిడిపి నాయకులు ధర్మవరం బోయ సంజీవుడు ఎన్నికల ప్రచారంలో డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ దృష్టికి తీసుకుపోగా, ఎన్నికల అనంతరం శాసన సభ్యులు కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించడంతో అధికారులు బుధవారం బోరు వేయడంతో సమృద్ధిగా పడటంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామస్తులు, గ్రామ సర్పంచ్ ఎల్లమ్మ, టిడిపి నాయకులు బోయ సంజీవుడు, బోయ రామానాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాడి రైతుల అభివృద్ధి కొరకే పశు వైద్య శిబిరాలు



పశుపోషక రైతులకు మందులను పంపిణీ చేస్తున్న సర్పంచ్ నిర్మలమ్మ, పశువైద్యాధికారులు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పశు పోషకులు, పాడి రైతుల అభివృద్ధి కొరకు గ్రామాలలో ఉచిత పశు వైద్య శిబిరాలను గ్రామాలలో ఏర్పాటు చేస్తుందని పోతులపాడు గ్రామ సర్పంచ్ పల్లె నిర్మలమ్మ అన్నారు. పోతులపాడు గ్రామంలో పశు వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ ఉచిత పశు వైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధులు, లేగదూడలకు, పెద్ద పశువులకు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను తాపించారు. పశు వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో భాగంగా డాక్టర్ కార్తీక లక్ష్మి ఆధ్వర్యంలో లేగదూడలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను పశు పోషకులు వినియోగించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివానందరెడ్డి, వైద్య సిబ్బంది వెంకటేష్ యాదవ్, హేమకుమార్, నరేష, గోపాల మిత్ర సుంకన్న, పశు పోషకులు, రైతులు పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ జలాశయంలో 5 లక్షల చేపపిల్లలు విడుదల

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** ఎన్‌టీఆర్ జలాశయంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో 5 లక్షల చేప పిల్లలను బుధవారం విడుదల చేశారు. డీఎఫ్‌సీఎస్ ఛైర్మన్ నవీన్‌కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు అన్నాపురెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎఫ్‌సీఎస్ ఛైర్మన్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ చేప పిల్లల ద్వారా మత్స్యకారులకు స్థిరమైన ఆదాయం చేకూర్చేలా చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ సహాయంతో మత్స్య పరిశ్రమను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, ఏఎస్‌డీవోలు భరత్‌లాల్ నాయక్, సామన్న, మత్స్యకార సంఘం నాయకులు మార్కెట్ ప్రసాద్, రఘుస్వామిరెడ్డి, ఆంజనేయులు, తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు. మత్స్యకారులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ఎన్‌టీఆర్ జలాశయంలో చేప పిల్లలను విడుదల చేస్తున్న దృశ్యం

# బెల్లపు ఊట ధ్వంసం ... కేసు నమోదు



బెల్లపు ఊట ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహించి సారా తయారికి సిద్ధంగా ఉన్న బెల్లపు ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ కిషోర్ కుమార్ తెలిపారు. జిల్లా ఎక్సైజ్ సూపరెంటెంట్ ఆదేశాల మేరకు ఎసి ఎన్‌ఫోర్స్‌మెంట్ కర్నూలు వారితో కలిసి మండలంలోని నాగలూటి గూడెం సమీపంలోని అటవీ ప్రాంతంలో సారా బట్టీలపై దాడులు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని నాగలూటి గూడెం సమీప అటవీ ప్రాంతంలో దాడులు నిర్వహించి 1600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసి కేసు నమోదు చేశామన్నారు. నాటుసారా తయారి చట్టరీత్య నేరమని నాటుసారా తయారు చేసినా, రవాణ చేసినా, విక్రయించినా చట్టరీత్యా నేరమన్నారు. గ్రామాల్లో సారా నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయం నియోజకవర్గంపై ఆరా...



బాలకృష్ణకు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

- త్వరలో ఉరుకుందకు పద్మభూషణ్ బాలకృష్ణ
- సంతోషంలో అభిమానులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గంలో మన పార్టీ ఏలా ఉంది... అభిమానులు ఏలా ఉన్నారు... త్వరలో ఉరుకుంద ఈరన్న సన్నిధికి వస్తాననంటూ పద్మభూషణ్ అవార్డు గ్రహీత, హిందూపురం ఎమ్మెల్యే, తెలుగు సినీసామ్రాట్ బాలకృష్ణ తెలిపారు. బాలకృష్ణకు పద్మభూషన్ అవార్డు రావడంతోపాటు త్వరలో ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో పలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నాలని మంత్రాలయం నియోజకవర్గ బాలకృష్ణ సంఘం అధ్యక్షుడు, ఉరుకుంద గ్రామ నివాసి నరసింహా నాయుడు ఆధ్వర్యంలో బుధవారం హైద్రాబాదులోని తన నివాసంలో బాలకృష్ణను కలిశారు. ఈ సందర్భంగా ఉరుకుంద ఈరన్న స్వామి చిత్రపటాన్ని ఆయనకు అందజేసి ఆహ్వానించారు. నియోజకవర్గంలో మన పార్టీ ఏలా ఉందని, మన అభిమానులు ఏలా ఉన్నారంటూ బాలకృష్ణ ఎంతో ఆనందంగా ముచ్చటించారు. వీలైతే తప్పకుండా ఉరుకుందలో జరిగే కుంభోత్సవాలకు తప్పక హాజరవుతానని అభిమానులకు బాలకృష్ణ హామీ ఇచ్చారు. బాలకృష్ణను కలవడంతో అభిమానులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. బాలకృష్ణను కలిసిన వారిలో కోసిగి హనుమంతు, దుబ్బి ఈరన్న, హోళగుంద చంద్ర, బజారి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక వ్యవస్థను దివాలా తీసిన వైకాపా ప్రభుత్వం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి 1.40 లక్షల కోట్లలో ఏ ప్రభుత్వం కూడా బకాయిలు పెట్టలేదని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. ఆళ్లగడ్డ పట్టణం లోని తన కార్యాలయం లో బుధవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10 లక్షల కోట్ల అప్పు, ఏడాదికి 71వేల కోట్ల అసలు, వడ్డీ కింద చెల్లింపు బారం లక్ష 40 వేల కోట్లు చెల్లింపు భారం ఆర్థిక వ్యవస్థను వై కా పా ప్రభుత్వం దివాలా దిశగా తీసుకెళ్లి%శీ%దని ఎమ్మెల్యే మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం తెచ్చిన అప్పులు ప్రభుత్వం ఆదాయం పెంచే లాగు నుండి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలకు, జల్సాలకు ఖర్చు చేసి తినేసిందని జగన్ ప్రభుత్వం పై ఆమె మండిపడ్డారు. గడిచిన ఏడు నెలల్లో ఆరోగ్యశ్రీ ధాన్యం బకాయలు, ఫీజు రీయింబర్స్మెంట్ లాంటి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

జగన్ ప్రభుత్వ బకాయిలు 22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఇప్పుడు అప్పులు కూడా పుట్టని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏడాదికి 71 వేల కోట్లు అసలు వడ్డీ చెల్లించాలని ఇవి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారాయన్నారు. ఐదేళ్ల అధికారాన్ని అడ్డుపెట్టుకొని జగన్ రెడ్డి కుటుంబం ఎనిమిది లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారన్నారు. భూకేటాయింపులు, గండలు తవ్వకాలు, సోలార్ అనుమతులు ఇలా ప్రతిదాంట్లో అశ్విత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారన్నారు. ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాలను కూడా తాకట్టు పెట్టారన్నారు. చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చెకోడీలు,కోడిగుడ్లు వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని గత ప్రభుత్వం పై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం ఇన్ని అవినీతి అరాచకాలు చేసింది కాబట్టే ప్రజలు బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. ప్రజలకు చెప్పినవన్నీ చేసి చూపించే ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు.

# విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో రాణించాలి



**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రతి విద్యార్థి తనలో ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ క్రీడాస్ఫూర్తితో క్రీడల్లో రాణించాలని డీఎస్ఏ డాక్టర్ కరుణాసాగర్ పేర్కొన్నారు. బుధవారం మహానంది వ్యవసాయ కళాశాలలో ఆచార్య ఎన్‌జీరంగా పాలిటెక్నిక్ కళాశాలల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి డీఎస్ఏతో పాటు ఆంగ్రూ పాలిటెక్నిక్ డైరెక్టర్ డాక్టర్ ఎన్‌సీ వెంకటేశ్వర్లు, ఏడీఆర్ డాక్టర్ శ్యామ్‌సన్, మహానంది ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ హెడ్ డాక్టర్ రవికాంత్‌రెడ్డి, ఓఎస్ఏ డాక్టర్ ఎల్ విజయభాస్కర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం శాంతి కపోతాలను, బెలూన్లను ఎగుర వేశారు. విద్యార్థులు జెండాలు పట్టుకొని మార్చిపాస్ట్ నిర్వహించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్క విద్యార్థి క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొని విజయాలను సాధించి కళాశాలలకు గుర్తింపు తీసుకు రావాలని పేర్కొన్నారు. విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో క్రీడలు ఎంతో దోహదం చేస్తామని అన్నారు. ఈ క్రీడలలో రాష్ట్రంలోని 20 పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పోటీ పడుతున్నారని అన్నారు. సాయంత్రం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




మహానంది వ్యవసాయ కళాశాలలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అధికారులు



మార్చిఫాస్ట్ నిర్వహిస్తున్న విద్యార్థులు

## గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం : ఏడీఏ సునీత



మాట్లాడుతున్న ఏడీఏ సునీత

**హాలహర్వి,మేజర్ న్యూస్ :** మండలంలోని హాలహర్వి మరియు బాపురం గ్రామంలో వ్యవసాయ అధి కారి శివశంకర్ ఆధ్వర్యం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించా రు.బుధవారం మండలం లోని బాపురం, హాలహర్వి గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సహాయ వ్యవ సాయ సంచాలకులు సునీత పాల్గొని రైతులకు సలహాలు సూచనలు అంద జేశారు. ఇందులో ముఖ్యంగా మొక్కజొన్న మరియు శనగ పంటలను సంద ర్శించి రైతులకు వ్యవసాయ సలహాలు సూచనలు అందించారు.రబి సీజన్లో వేసిన ప్రతి రైతు తమ పంటలను పంట నమో చేయించుకుని ఈకేవైసి తప్పకుండా చేయించుకోవాలన్నారు.ముఖ్యంగా రబి సీజన్ లో వేసిన జొన్న పంటకు మరియు మొక్కజొన్నకు కత్తెర పురుగు ఆశించు తెగులును వాటి నివారణ గురించి ఆత్మ ఏటీఎం మధుమోహన్ తెగులు నివారణ గురించి క్షుణ్ణంగా రైతులకు వివరించారు.ఖరీఫ్ సీజన్ లో వేసిన కంది పంటను ప్రభుత్వం మార్క్ఫెడ్ మరియు నాఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుందని మద్దతు ధర 7550/-క్వింటాకు.. కంది పంట వేసిన రైతులందరూ సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి ఏఈఓ శ్రీకాంత్, విఏఏలు విజయ్ మరియు ఇంద్రజ. పాల్గొన్నారు.

## ఓవర్‌బ్రిడ్జికై స్థల పరిశీలన – సబ్ కలెక్టర్ భరద్వాజ్



స్థల పరిశీలన చేస్తున్న సబ్-కలెక్టర్

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఐరగనగల్ గ్రామ సమీపంలో ఉన్న రైల్వేగేట్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కొరకు స్థల పరిశీలనకొరకు ఆదోని సబ్ కలెక్టర్ బరద్వాజ్ బుధవారం పరిశీలంచడం జరిగింది. ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే అధికారులు స్థల పరిశీలన కోరడంతో తశీల్దార్ రుద్రగౌడు ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేపట్టడం జరిగింది. ఈ స్థలపరిశీలన చేపట్టి త్వరలో రైల్వే అధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు. అనంతరం కోసిగిలో ఉన్న ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను ఆయన పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు తిక్కస్వామి, సవిఆర్ఓలు బసవరాజు సర్వేయర్‌లు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన టీడీపీ నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన-క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ టీడీపీ 34వ వార్డు ఇన్‌చార్జి షేక్ అహమ్మద్ హుస్సేన్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నంద్యాల రామకృష్ణా పీజీ కళాశాలలో నిర్వహిస్తున్న క్రీడల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా కలిశారు.



మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఫిరోజ్, షేక్ అహమ్మద్ హుస్సేన్

## దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామికి
# అమావాస్య పూజలు

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** హొళగుంద మండలం దేవరగట్టు మాళమల్లేశ్వం స్వామి ప్రసిద్ధ క్షేత్రంలో బుధవారం అమావాస్య సందర్భంగా భక్తులు విశేషంగా పూజలు చేశారు.స్వామి వారికి ఆలయ అర్చకులు జయ మల్లప్పస్వామి, మల్లికార్జునస్వామిలు రుద్రాభిషేకం,బిల్వార్చాన,పుష్పార్చాన,మహామంగళారతి పూజలు విశేషంగా చేశారు.మాళమ్మ అమ్మవారికి కుంకుమ,బండారు అర్చన పూజలు చేశారు.భక్తులు మండలం నుండి కాకుండా కర్ణాటక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో హజరైయ్యారు.కొంత మంది భక్తులు దేవాలయానికి ఉన్న మెట్లకు కుంకుమ,బండారు బోట్లను పెడుతూ గిరిని ఎక్కారు.మొక్కుబడులను తీర్చుకున్నారు.దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది.భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు.ఆలయ కమిటి సభ్యులు భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.అదేవిధంగా ఎల్లార్తి శేక్షావలి,షాషావలితాతల దర్గాలో భక్తులు భక్తిశ్రద్ధలతో ఫాతేహల్ చేశారు.దార్గలో భక్తులు సందడి నెలకొంది.ఆదేవిధంగా స్థానిక శ్రీ సిద్దేశ్వరస్వామి,వివిధ దేవాలయాల్లో అమావాస్య పూజలు భక్తిభావంతో చేశారు.



స్వామి వారికి పూజలు చేస్తున్న అలయ అర్చకుడు



మాళమ్మ అమ్మవారు

# ఇద్దరూ ఇద్దరే.. కత్తిపోటీల్లో సత్తా చాటుతున్న అక్కా తమ్ముడు

**జాతీయస్థాయికి సిద్ధం....**

కుమారుడు అజిత్ రెడ్డి చాగలమర్రి పట్టణంలో ఆరో తరగతి చదువుతున్నాడు. ఆటలపై ఆసక్తితో కత్తి పోటీల్లో స్వర్ణపతకాలతో దూసుకెళ్తున్నాడు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేందుకు దూసుకెళ్తున్నాడు.

ఏయే పోటీల్లో..- 2022లో ఒంగోలులో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో స్వర్ణ పతకాన్ని సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. - ఇదే ఏడాది మహారాష్ట్రలోని నాసిక్లో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి ప్రశంసాపత్రాన్ని పొందారు.
- 2023లో కాకినాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించారు. 2024 జూన్లో ఒడిశాలోని కటక్లో నిర్వహించిన జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో ప్రతిభ చూపారు. 2024లో నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణపతకం సాదించారు. చక్కటి ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీ లకు ఎంపికయ్యారు. 2024 నవంబరులో జమ్మూ-కశ్మీర్ లో జరిగే జాతీయస్థాయి పోటీ లకు సిద్ధమవుతున్నట్లు అజిత్ చెబుతున్నారు.

**సాధించిన పతకాలు ఇవే..!**

2022లో ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి పెన్సింగ్ పోటీల్లో స్వర్ణం సాధించి జాతీయస్థా యికి ఎంపికయ్యారు. 2022 ఆగస్టులో మహారాష్ట్రలోని నాసిక్ పట్టణంలో మినీ నేషనల్ పోటీల్లో ప్రశంసా పత్రాన్ని దక్కించుకున్నారు.




- **2022** ఏడాదిలో 66వ స్కూలే మ్స్ లో పాల్గొని రాష్ట్రస్థాయిలో స్వర్ణ పతకం సాధించారు. **2023**లో 67వ స్కూలేమ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకం సాధించి, జాతీ యస్థాయికి ఎంపికయ్యారు.
- **2023**లో చత్తీస్గఢ్లోని జగదల్పూర్లో జరిగిన జాతీయస్థాయి పెన్సింగ్ పోటీల్లో పాల్గొని ప్రశంసా పత్రం దక్కించుకున్నారు. ఒలింపిక్స్లో దేశం తరపున పాల్గొనాలనే లక్ష్యంతో ప్రస్తుతం చెన్నైలో ప్రత్యేక తర్ఫీదు పొందుతున్నారు.


అజిత్‌రెడ్డి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు ఇద్దరూ వ్యాయామ సంచాలకులు , వారిని ఆ దర్శంగా తీసుకున్న పిల్లలు ఆటల్లో రాణి స్తూ పతకాల పంట పండిస్తున్నారు. పోటీలు ఎక్కడ జరిగినా సత్తా చాటుతు న్నారు. నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తు న్నారు. చాగలమర్రి పట్టణంలోని చంద్ర ఓబుల్ రెడ్డి, ఆశాజ్యోతి రెడ్డి ఇద్దరూ ప్రభుత్వ పీడీలు. చంద్ర ఓబుల్ రెడ్డి వైఎస్సార్ జిల్లా రాజుపాలెం మండలం టంగుటూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహి స్తుండగా, ఆశాజ్యోతిరెడ్డి చాగల మర్రి మండలంలోని పెద్దబోధనం జడ్పీ ఉన్నత పాఠశాలలో పీడీ గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులను ఆదర్శంగా తీసుకున్న కుమారుడు, కుమార్తె వారి సూచనలు, సలహాలతో రాష్ట్ర, జాతీయస్థాయిల్లో స్వర్ణ పతకాలు సాధిం చి దూసుకెళు తున్నారు. కుమార్తె అశ్రిత రెడ్డి పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠ శాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. చదువుతో పాటు ఆటల్లోనూ రాణి స్తోంది. రాష్ట్ర,జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పతకాలను సాదిస్తోంది.


అశ్రితరెడ్డి

# సమాజాభివృద్ధిలో యువత భాగస్వామ్యం ముఖ్యం : మంత్రి ఫరూక్

## - రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్


బుడమేరు వరదల్లో సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సమాజాభివృద్ధిలో యువత భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ప్రజలకు సేవలు అందించడంలో యువత స్ఫూర్తిదాయకంగా నిలవాలని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. గత ఏడాది చోటు చేసుకున్న బుడమేరు వరద బీభత్సంతో అతలాకుతలమైన విజయవాడలో ప్రజలకు సేవాస్ఫూర్తితో సేవలు అందించిన 427మంది యువతకు మంత్రి ఫరూక్ ప్రశంసా పత్రాలు అందజేశారు. బుధవారం సచివాలయంలోని న్యాయ మైనారిటీ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. బుడమేరు ముంపు ప్రాంతాలలో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సత్వరమే అండగా నిలిచేందుకు తాను ఇచ్చిన పిలుపుతో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారూక్ ఆధ్వర్యంలో సమితి బృంద సభ్యులు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. యువత సమాజాభివృద్ధిలో, ప్రజా సంక్షేమం కోసం యువత తనవంతు కృషి చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న మైనారిటీ సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ సమీక్షించారు. బుధవారం మైనారిటీ సంక్షేమ శాఖకార్యదర్శి హర్షవర్ధన్, కమిషనర్ శ్రీధర్‌లతో చర్చించారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీ సంక్షేమానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా నిధుల మంజూరు, చేపట్టబోయే కార్యక్రమాలకు ప్రతిపాదనలు తదితర అంశాలపై చర్చించారు.

# పేదలకు వరం.. ముఖ్యమంత్రి సహాయనిధి - ఎమ్మెల్యే బుడ్డా


బాధితులకు సిఎంఆర్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్థోమతలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరంలాంటిదని శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం వేల్పనూరు గ్రామం ఎమ్మెల్యే స్వగృహంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స చేయించుకున్న 50 మంది లబ్దిదారులకు రూ.45 లక్షల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బుడ్డా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేద ప్రజల సంక్షేమాభివృద్ధికి పెద్దపీఠ వేస్తు ఆపదలో ఉన్న వారికి అండగా నిలిస్తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కనీసం ఆసుపత్రిలో చూపించుకునేందుకు కూడా ఆర్థిక స్థోమత లేని పేద, మధ్యతరగతి ప్రజలక అండగా నిలిచి ఆర్థిక భరోసా నిచ్చేందుకు ముఖ్యమంత్రి సహాయనిధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమమే తమ ధ్యేయమని, మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధితో పాటు సొంత నిధులతో రోగులకు అండగా నిలుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం..

## ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి


వెంగళాంపల్లె చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** డోన్ నియోజకవర్గంలోని రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెంగళాంపల్లె, ప్యాపిలి, కలచట్ల, గుడిపాడు చెరువులను ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి బుధవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక అతిథి గృహం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ నాడు కేఈ.కృష్ణమూర్తి ఫౌండేషన్ వేస్తే దానిని నేను ఇప్పుడు పూర్తి చేస్తున్నానని, ఈ కొండ ప్రాంతాల్లో నీటిని తీసుకురావడం సులభతరమైనది కాదని, గత ప్రభుత్వంలో ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని, గాడిన పెట్టేందుకు సమయం పడుతుందన్నారు. పరిశ్రమల స్థాపనతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామ న్నారు. అలాగే రైతుల కోసం సాగునీరు, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. రైతులు ఆర్థికంగా బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, నియోజక వర్గంలో 38 చెరువులకు గాను 32 చెరువులకు నీరు అందిస్తున్నామని, మిగిలిన 6 చెరువులకు సాంకేతిక సమస్యలను తొలగించి నీరందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరరావుయాదవ్, టిడిపి సీనియర్ నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, చిన్నపూదిళ్ళ తూర్పు లింగారెడ్డి, మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, ముస్లిం మైనార్టీ నాయకులు ఖాజాపీరా, గడ్డం అంకిరెడ్డి, బత్తుల రమేష్‌రెడ్డి, ఆర్‌ఈ.నాగరాజు, నడిగడ్డ నాగేంద్ర, రామ్మోహన్, పెద్దపూదిళ్ళ ప్రసాద్‌రెడ్డి, మెట్టుపల్లి సుదర్శన్, ఏనుగుమర్రి రామకృష్ణ, అలేబాద్ పరమేష్, వెంగళాంపల్లి మాజీ సర్పంచ్ జయశీలమ్మ, నల్లమేకలపల్లె రాజశేఖర్, కడితం ప్రతాప్‌రెడ్డి, చిన్నపూదిళ్ళ రమేష్‌గౌడ్, చల్లా వీరాంజినేయులు, వార్డు మెంబర్ వెంకటేష్, బ్యాంక్ శీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అండ

**ఆదోని, మేజర్ న్యూస్ :** బాధిత కుటుంబాలకు డాక్టర్ పార్థసారధి అండగా ఉంటార ని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఆధూరి విజయకృష్ణ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని జలగర వీధిలో సిలిండర్ పేలి దగ్ధమైన గుడిసెలను స్థానిక బిజెపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే తరఫున పరామర్శించమని, వారికి అత్యావసరంగా నిత్యావసర సరుకులను అందించమన్నారు. ఆదోని తహ శీల్దార్‌తో ఫోన్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా నష్ట పరిహారం లేదా ఎమర్జెన్సీ ఫండ్ ఏర్పాటు చేయాలని కోరారు. బాధిత కుటుంబాలకు భరోసాగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నార్త్ అధ్యక్షులు మహాదేవ్, బిజెపి నాయకులు రమాకాంత్, శ్రీనివాస ఆచారి, వాల్మీకి సాయి ప్రసాద్, వీరేష్, మధు, అంజయ్, శ్రీకాంత్ కాశీ, రాము, మణికంఠ, రత్నబాయ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి

# ఎర్రచెరువు అధ్యక్షురాలు ఆకస్మిక మృతి

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పెద్దదేవళాపురం గ్రామానికి చెందిన ఎర్ర చెరువు అధ్యక్షురాలు కొట్టం నాగలక్ష్మమ్మ (58) బుధవారం సాయంత్రం గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. విషయం తెలుసుకున్న శ్రీశైలం నియోజకర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మృతురాలు నాగలక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజే శారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగలక్ష్మమ్మ కుటుంబం తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేశారని అన్నారు. అటువంటి కుటుంబంలో వ్యక్తిని కోల్పోవడం పార్టీకి తీరని లోటని అన్నారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నాగలక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మత్యాలపాడులో 104 ద్వారా 200 మందికి వైద్య సేవలు



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలం లోని ముత్యాలపాడు పిహెచ్సి పరిధి లోని ముత్యాలపాడు గ్రామంలో స్థానిక పిహెచ్సి వైద్యాధికారి శివమోహన్ ఆధ్వర్యంలో బుధవారం సచివాలయం-1లో నిర్వహించిన 104 సంచార చికిత్స కార్యాక్రమంలో 200 మందికి వైద్య సేవలు అందించినట్లు ఆయన తెలిపారు. బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులకు పరిక్షలు నిర్వహించి వారికి నెలకు సరిపడ మందులను అందించారు. అలాగే లెప్రసి సంబంధిత అనుమానిత కేసులను పరిక్షించడం జరిగింది. గర్భవతులు, బాలింతలు, చంటి బిడ్డలకు వైద్య, రక్త పరిక్షలు నిర్వహించి వారికి ఆరోగ్య పరమైన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్క గర్భిణి స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు అయ్యేటట్లు చూసుకోవలసినది సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు వెంకటేశ్వర్లు, సుబాబరాయుడు, ఎంఎలొచ్ఫ్లు తేజ,మనీషా.. ఎఎన్ఎం సుబాషిణి లక్ష్మీదేవి మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంటూరు సిటీ డిఎస్పీగా మొలగవల్లికి చెందిన కె.అరవింద్ బాధ్యతలు



భాధ్యతలు చేపట్టిన కె.అరవింద్.

**ఆలూరు,మేజర్ న్యూస్ :** కర్నూలు బార్ అసోషియేషన్ మాజీ అధ్యక్షులు మొలగవల్లికి చెందిన న్యాయవాది ఓంకార్ కుమారుడు కె.అరవింద్ ట్రైనింగ్ పూర్తి చేసుకొని మొట్ట మొదటగా గుంటూరు సిటీలో డిఎస్పీగా సోమవారం భాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామస్థులు, కుటుంబ సభ్యులు వారికి అభినందనలు తెలిపారు. మొలగవల్లి గ్రామాని కి చెందిన ఓంకార్,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఇద్దరు మిత్రులు. వృత్తి రీత్యా ఓంకార్ కర్నూలు కోర్టులో న్యాయవాదిగా అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేశా రు.వారి కుమారుడు అరవింద్ పట్టుదలతో డిఎస్పి ర్యాంకు సాధించి శిక్షణపూర్తి చేసుకున్నతర్వాత మొట్టమొదటిగా గుంటూరు డిఎస్పీగా భాద్యతలు చేపట్టారు. తమ గ్రామం నుండి మొట్టమొదటిగా యువకుడు డిఎస్పీగా భాద్యతలు చేపట్టడంతో గ్రామ స్థులు ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామం తరుపున వారికి అభినందనలు తెలిపారు.

## కొట్టం దగ్ధం, రూ.50 వేల ఆస్తి నష్టం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని కొత్త ఎస్సి కాలనీలో బుధవారం ప్రమాద వశాత్తు జరిగిన విద్యుత్తు షార్టు సర్క్యూట్తో జరిగిన అగ్ని ప్రమాదంలో కాలనీకి చెందిన మద్దూరు అంకాలమ్మకు చెందిన కొట్టం కాలిపోయింది. దీంతో సుమారు రూ.50 వేల ఆస్తి నష్టం వాటిల్లింది. కూలీ పని చేసుకోని జీవనం సాగిస్తున్న ఆమేకు నిలువ నీడ లేకుండా పోయిందని, ప్రభుత్వం సహాయం చేయాలని ఆమే కోరుతుంది.

## సచివాలయలను తనిఖీ చేసిన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో సచివాలయను బుధవారం డిడిఓ రమణరెడ్డి తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, హౌస్ హోల్డ్ మ్యాపింగ్,ఎన్పిసిఐ లింక్ వంటి ప్రభత్వ సర్వేలను త్వరగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత ఆధార్ సెంటలను విశృతం చేయాలన్నారు.




రికార్డులను పరిశీలిస్తున్న డిడిఓ రమణరెడ్డి

సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆయా గ్రామ పంచాయతీ లలో జరిగిన పలు అభివృద్ధి పనులపై ఆరా తిశారు.ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి,ఎస్.ఓ. శ్రీనివాసులతో కలసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలకల్ పి ఎస్ లు సునీల్ రాణి మనోహర్ పాల్గొన్నారు.

## రోడ్డు పనులను అడ్డగించొద్దు ..

**జాయింట్ కలెక్టర్ తో మాట్లాడుకోండి..డిఎస్పి రామాంజి నాయక్**



**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు చెలిమిళ్ళ గ్రామాల మధ్యన వెళ్తున్న జాతీయ రహదారి340సిపనులను అడ్డగించొద్దని ఆత్మకూరు డి.ఎస్.పిరామాంజినాయక్ కోరారు. అండర్పాస్ వంతెన ఎత్తును పెంచాలని కోరుతూ చెలిమిళ్ళ లింగాల పాములపాడు ప్రజలు అండర్ పాస్ వంతెన నిర్మాణం పనులను చేయవద్దని శాంతియుతంగా అడ్డగించారు బుధవారం డిఎస్పి రామాంజి నాయక్ లింగాల చెలిమిళ్ళ గ్రామాల సర్పంచులను ప్రజలను వంతెన వద్దకు పిలిపించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, నేషనల్ హైవే పిడి, వద్దకు సమస్య తీసుకుపోవాలని కోరారు రైతులు మాట్లాడుతూ రెండు నెలల క్రితమే నేషనల్ హైవే పిడికి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు అందించామని సమస్య తీరలేదు కాబట్టే పనులు జరగకుండా ఆపించామని అన్నారు డీఎస్పీ మాట్లాడుతూ 2018లో మార్కింగ్ వేసిన సమయంలో ఇవన్నీ ఎప్పుడూ చూసుకోవాలని నేషనల్ హైవే వేల కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి ప్రభుత్వం నిర్మిస్తుందని వాటిని అడ్డుకుంటే చట్టం తన పని తాను చేసుకోబోతుందని అన్నారు రైతులు మాట్లాడుతూ అభివృద్ధికి మేము ఆటంకం కాదు ధాన్యపు లోడులు పశుగ్రాసం బండ్లు వెళ్లేందుకు వీలు ఉండదని డిజన్ చేసే టైంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఇక్కడికి వచ్చి పరిశీలించలేదని ఆయనకు వివరించారు డీఎస్పీ వెంట ఎస్సై సురేష్ బాబుఉన్నారు.

## మార్చి 8న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** మార్చి నెల 8వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని ఆళ్లగడ్డ అయిదవ అదనపు జిల్లా జడ్జి ఆర్ వి వి ఎస్ మురళీకృష్ణ అన్నారు. పట్టణంలోని కోర్టు ఆవరణంలోబుధవారంబార్అసోసియేషన్ న్యాయవాదులతో సమీక్ష సమావేశంఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా జిల్లాజడ్జి మాట్లాడుతూ మార్చి8న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షిదారులందరూ సద్వినియోగం చేసుకునేలా సహకరించాలన్నారు. ఏదేనీ కేసులకు సంబంధించి సమస్య ఉన్నట్లయితే మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. సివిల్ మరియు రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులలో సత్వర పరిష్కారం లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చున్నారు. సివిల్ కేసులలో ముందస్తు పరిష్కారం కొరకు న్యాయ సేవాధికార సంస్థలలో సంప్రదించవచ్చున్నారు. ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి ఎస్. శైలజ, జూనియర్ సివిల్ జడ్జి ఎం. ఈశ్వర వెంకట ప్రసాద్ లు మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం




మాట్లాడుతున్న ఐదవ అదనపు జిల్లా జడ్జి

చేసేందుకు మీ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, ఏపీపీ శివ ప్రసాదరావు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణయ్య, న్యాయవాదులు నీలకంఠేశ్వరం, రమణారావు, రామిరెడ్డి, సుబ్బశర్మ, సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కుష్టువ్యాధి సర్వేని పకడ్బందీగా నిర్వహించండి



తనిఖీ నిర్వహిస్తున్న అడిషనల్ డి.ఎం.హెచ్.ఒ శారదాభాయ్

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** కుష్టువ్యాధి సర్వేని సకడ్బందీగా నిర్వహించాలని అడిషనల్ డి.ఎం.హెచ్.ఒ డాక్టర్ షారదాబాయ్ తెలిపారు. మండల పరిధిలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారంనాడు వారు తనిఖీ చేశారు. అందులో భాగంగా ఎల్.సి.డి.సి సర్వే మరియు రిజిష్టర్లను తనిఖీ చేశారు. అలాగే ఎల్సిడిసి సర్వేలో గృహాలను సందర్శించి అనుమానిత కేసులను రెఫరల్ కేసులు పెట్టాలని లెప్రసి సర్వే గురించి ఎ.ఎన్.ఎం ఆశా, హెల్త్ సూపర్వైజర్లకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా టి.బి రిజిష్టర్ మరియు గల్ల పరీక్షలు ఎక్కువగా జరపాలని తెలిపారు. ల్యాబ్కు సంబంధించిన రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివశంకరుడు,డాక్టర్ తేజశ్వని, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంసిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాల అమలు పచ్చి దగా

**ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించిన సీఎం చంద్రబాబు**

**ఆరోపించిన మాజీ ఎమ్మెల్యే వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి**

**కల్లూరు మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ అమలు పచ్చిదగా అని ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించిన ఘనత సీఎం చంద్రబాబుకి దక్కుతుందని వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆరోపించారు. బుధవారం కల్లూరు అర్బన్ 35 వార్డులోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీలతో కనికట్టు చేసి, ది గ్రేట్ మోసగాడు ఎట్టకేలకు తన ముసుగు మొత్తం తీసేశారు అన్నారు. ఏ హామీలైతే ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చారో ఇవాళ ఆ హామీలను నెరవేర్చలేమని, పథకాలు ఇవ్వలేమని నిస్సిగ్గుగా ప్రకటించి ప్రజలను దగాచేశాడు అన్నారు. చంచంద్రబాబు అధికారంలోకి వస్తే చంద్రముఖిని మళ్లీ లేపినట్టేనని, పులినోట్లో తల పెట్టడమేనని మా నాయకుడు ఎన్నికల సమయంలో చేసిన హెచ్చరికలు మరోసారి నిజం అయ్యాయి అన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలను ఒక్కసారి చూడండి. అభివృద్ధి చేస్తే సంపద సృష్టించబడుతుందని సంపద సృష్టిస్తే ఆదాయం పెరుగుతుందని . ఆదాయం పెరిగితే మళ్లీ ఆ



డబ్బుల్ని సంక్షేమానికి, అభివృద్ధికి ఖర్చు పెట్టే పరిస్థితి వస్తుందని ఇవన్నీ చేసి రాబోయే రోజుల్లో నేను చెప్పిన ఫిలాసఫీ ప్రకారం మోర్ మనీ ఉంటే మోర్ క్యాపిటల్ ఎక్స్ పెండిచర్ పెడతాం. మోర్ గ్రోత్ రేటు వస్తుంది. మోర్ రెవెన్యూ వస్తుంది సస్టైనబులిటీ వస్తుంది ఆ సస్టైనబులిటీ వస్తేనే ప్రజలకుఎంపవర్ మెంట్ జరుగుతుంది. మేం చెప్పిన సూపర్ సిక్స్ ఇస్తాం. ఇంకా బెటర్ గా ఇస్తాం. పీ4 తీసుకొస్తాం."నీతి ఆయోగ్ నివేదికపై ప్రజెంటేషన్లో సీఎం చంద్రబాబు చెప్పారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అక్కినేని హనుమంత రెడ్డి, పందిపాడు శివశంకర్ రెడ్డి, భీమేశ్వర్ రెడ్డి, లక్ష్మీపురం నారాయణరెడ్డి, ఎద్దుల శివారెడ్డి, మిద్దె తిరుపాలు, సునీల్ కుమార్, తిరుమలేష్ గౌడ్, హుస్సేన్ఆలం,బోయశివ, పాల్గొన్నారు.

## గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

బనగానపల్లె మండల పరిధిలోని టంగుటూరు, నందవరం, ఇల్లూరు కొత్తపేట, బనగానపల్లె గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతుశిక్షణా కేంద్రం తరపున ప్రవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సోదరులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వ్యవసాయం చేయాలని తద్వార పెట్టుబడిని నియంత్రించుకోవచ్చునని తెలియజేశారు. ఇల్లూరు కొత్తపేట గ్రామంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (సేంద్రీ వ్యవసాయం) నరేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంలో సేంద్రీయ విధానాన్ని అవలంభించడం వల్ల భూమి యొక్క ఆరోగ్యం బాధపడుతుందని తద్వార పెట్టుబడి తగ్గుతుందని భూమియొక్క ఆరోగ్యం బాగుపడుతుందని నాణ్యమైన దిగుబడిని సాధించవచ్చునని తెలిపారు. ఉద్యాన అధికారి రఘువరన్ మాట్లాడుతూ మరిపై తీసుకోవలసిన పలు సస్యరక్షణ గురించి తెలియజేశారు. వ్యవసాయశాఖా మరియు అనుబంధ శాఖల అధికారులు పాల్గొని ఆయా శాఖలకు సంబంధించినటువంటి పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.



## సర్వసభ్య సమావేశంను విజయవంతం చేయండి

**-ఎంపీడీఓ.రాణెమ్మ**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో మండల పరిషత్ కార్యాలయం నందు జరిగే సర్వసభ్య సమావేశంను విజవంతం చేయాలనీ ఎంపీడీఓ.రాణెమ్మ కోరారు. మండల పరిషత్ కార్యాలయం నందు ఈనెల 31 శుక్రవారం మండల ఎంపీపీ బొంతల మునెప్ప అధ్యక్షతన ఉదయం 10 గంటలకు నుండి సాయంత్రం ఐదు గంటలకు వరకు జరుగు సర్వసభ్య సమావేశంకు మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిదులు,వార్డ్ మెంబర్లు, తదితరులు తప్పక హాజరు కావాలని ఆదేశించారు.



# పాల ఉత్పత్తి పెరగాలంటే పెయ్యదూడల సంతతి అవసరం: డిడి



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** రైతులకు పాల ఉత్పత్తి పెరిగేందుకు ముర్రా జాతి పెయ్యదూడల ఉత్పత్తి పెరిగేందుకు రైతుల్లో అవగాహన రావాలని అప్పుడే పాల ఉత్పత్తి పెరుగుతుందని ఆళ్లగడ్డ డివిజన్ పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ డివి రమణయ్య అన్నారు. చాగలమర్రిలోని పశు ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పాల ఉత్పత్తి పెంపొందించేందుకు బహత్ర పథకమును ప్రవేశపెట్టడం జరిగిందని ఈ పథకం ద్వారా పశు రైతులకు 800 రూపాయలను సబ్సిడీ రూపంలో అందిస్తుందన్నారు. రైతులకు ఉన్న పశువులు ఎదకు వస్తే కృత్రిమ గర్భధారణలో భాగంగా ముర్రా జాతి పెయ్యదూడల ఉత్పత్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల నుండి పెయ్యదూడల సెమెన్ కొనుగోలు చేయడం జరిగిందన్నారు. వీటి ధర ఒక్కొక్కటి 1300 కాగా, ప్రభుత్వం రూ 800 సబ్సిడీ ఇస్తుందని రూ. 500 రైతు వాటాతో ఇంజక్షన్ వేసుకోవడం వల్ల పెయ్యదూడలు పుడతాయన్నారు. పెరిగి పెద్దదైతే 15 నుండి 20 లీటర్ల పాలు ఇస్తుందని రైతుకు రెండు బర్రెలు ఉంటే రోజుకు 30 లీటర్ల పాలను తీయవచ్చునారు. దీంతో పాల ఉత్పత్తి పెరిగి రైతుకు ఆదాయం వస్తుందని ఆయన తెలిపారు. కావున పశువులు ఉన్న రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో చాగలమర్రి పశు ఆరోగ్య కేంద్రం ఉప సంచాలకులు డాక్టర్ వరప్రసాద్, పశు వైద్యులు డాక్టర్ సాయి బాబా, డాక్టర్ రాధిక సిబ్బంది ఉన్నారు. రైతులకు మందులు అందజేస్తున్న డిప్యూటీ డైరెక్టర్, రమణయ్య చాగలమరి పశువైద్య సంచాలకులు డాక్టర్ వరప్రసాద్, రాష్ట్ర టిడిపి నాయకులు ఎమ్మెస్ ఆన్సరు బాషా పాల్గొన్నారు.

# కొండాపురం దొర్నిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది



ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఎ.ఒ ప్రమీళ

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** అన్నదాతలకు అండగా నిలిచి రైతులకు కావాల్సిన వ్యవసాయ శాఖల విషయాలను తెలియజేస్తూ రైతు సమస్యలను అధికమిస్తూ అధిక దిగుబడి సాధించే దిశగా రైతులకు సహకారం అందించేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల కేంద్రమైన దొర్నిపాడు, కొండాపురం గ్రామాలలో వ్యవసాయశాఖ అధికారిని ప్రమీళ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రమీళ మాట్లాడుతూ రైతులు ఒకే పంట మీద ఆధారపడకుండా మిశ్రమ పంటలు సాగు చేయాలని సూచించారు. మిశ్రమ పంటల సాగు ద్వార రైతులకు ఎక్కువ నికర ఆదాయం పొందవచ్చని సూచించారు. పంట దిగుబడులు తగ్గడానికి గల కారణాలను విశ్లేషించడం సూక్ష్మపోషకాల లోపాలపై భూసారం పెంచేలా చర్యలు ఏ విధంగా చేపట్టాలో రైతులకు తెలియజేశారు. రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంపై అవగాహన కల్పించారు. అనంతరం మండల కేంద్రమైన దొర్నిపాడులోని ఎరువుల దుకాణాలను ఆమె తనిఖీ నిర్వహించారు. ఎరువులను ప్రభుత్వం నిర్ణయించే ధరలకు విక్రయించాలని మరియు దుకాణం నందు ధర పట్టికను ఉంచాలని దుకాణాదారులకు సూచించారు. అనంతరం ఎరువుల దుకాణాల రిజిష్టర్లు తనిఖీ చేశారు. మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన దేవాలయ పునఃప్రారంభోత్సవానికి భక్తులు తరలిరావాలి

**వెల్దుర్తి గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు**



శ్రీశ్రీశ్రీ బాల ఆంజనేయస్వామి వారు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం మాఘ శుద్ధ విదియలు 31-1-2025 శుక్రవారం ఉదయం 8ః30 గంటలకు శ్రీశ్రీశ్రీ బాల ఆంజనేయస్వామి ఆలయ జీర్ణోద్ధారణ పూర్వక నూతన దేవాలయ పునఃప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రారంభం కాబోతున్నట్లు గ్రామ పెద్దలు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీగణపతి పూజ, పుణ్యాహవాచనం, మాతృక పూజనం, రిత్విక్ వరణం, పంచగవ్య మేళనం, అనంతరం కలశస్థాపనం ప్రధాన దేవత ఆవాహనం నవగ్రహ పూర్వక వాస్తు పరివార దేవత అవాహనం తదుపరి పంచామృత అభిషేకం, సుగంధ ద్రవ్య అభిషేకం, మన్యు సూక్త పారాయణం, అగ్ని ప్రతిష్టాపనం, లక్ష్మిగణపతి హోమం, నవగ్రహ హోమం, మన్యుహవనం, కళాన్యాస హవనం, పరివార దేవత హవనం, బలిహరణం, పూర్ణాహుతి హవనం, కళాన్యాస ఆవాహన, మహామంగళ నీరాజనం, కలశ ఉద్వాసనం మార్జన వేద ఆశీర్వచన, తీర్థప్రసాద వితరణ స్వస్తితో పూజా కార్యక్రమాలు ముగియడం జరుగుతుందని గ్రామపెద్దలు తెలిపారు. కావున భక్తాధులు పూజా కార్యక్రమానికి విచ్చేసి భగవంతుని ఆశీస్సులు, కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# సిలిండర్ పేలుడు బాధితులను ఆదుకుంటాం

**టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు**

**బాధిత కుటుంబాలకు పరామర్శ.. ఆర్థికసాయం అందజేత**



బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఉమాపతినాయుడు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోని పట్టణంలో మంగళవారం రోజున గ్యాస్ సిలిండర్ పేలి జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుంటాం అని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు తెలిపారు. ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు బుధవారం జలగర వీధిలోని ఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ. 5 వేలు చొప్పున మొత్తం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు దృష్టికి తీసుకెళ్లి బాధితులకు ప్రభుత్వ సహకారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. తమ ఇంట్లో త్వరలో పెళ్ళి కార్యక్రమం జరుగబోతుందని, తమకు ఉన్న ఒక్క గూడు కూడా కాలిపోయిందని వారు ఉమాపతి నాయుడు దగ్గర గోడు వెళ్ళబోసుకున్నారు. దీనికి ఆయన వెంటనే స్పందించారు. పెళ్ళి జరిగే సమయం తనకు తెలియజేస్తే తనవంతు సహాయ సహకారం తప్పకుండా అందజేస్తానని బాధితులకు ఉమాపతి నాయుడు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మారుతి రావు సాకరే, రంగస్వామినాయుడు, రామస్వామి, టిడిపి టౌన్ సెక్రెటరీ సాకర ఈరన్న, బినిగిరి తిమ్మప్ప, వార్డు ఇంచార్జ్ మాజీ కౌన్సిలర్ సాకరే లక్ష్మణ్, దత్త రఘునాథ్, పొందే రాజ్ కుమార్, అశోక్, జాల్గార గిరి, రవి, రంగన్న, అప్సర్ భాష, మా భాష, సుబ్బు, జగదీష్, గిడ్డయ్య, శివ, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో పెద్ద వెంకట రెడ్డి ఫ్యాక్టరీ వద్ద జూదము ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద ఉన్న రూ. 4200 రూపాయలు స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు కొలిమిగుండ్ల సి.ఐ రమేష్‌బాబు తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తమకు సమాచారం అందివ్వాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ విభాగానికి తనిఖీ




**కర్నూల్‌క్రైమ్, మేజర్ న్యూస్:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ విభాగంలో ఉండే లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ మరియు ఓటి థియేటర్స్, జనరేటర్, తదితర విభాగాలకు సంబంధించిన అభివృద్ధి పనులకు బుధవారం తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ క్యాన్సర్ విభాగంలో డేకేర్ కీమోథెరపీ ఐపీ పేషెంట్లకు చేస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ విభాగంలో ఈ రోజు అల్ట్రా సౌండ్ మెషిన్‌ను ఇన్స్టాలేషన్ ప్రాసెస్ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. లిక్విడ్ ఆక్సిజన్ మరియు ఆక్సిజన్ పైప్ లైన్ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. క్యాన్సర్ విభాగంలో క్లీనింగ్ పనులు పూర్తయినట్లు తెలిపారు. క్యాన్సర్ విభాగంలో ఉన్న జనరేటర్ పనులు జరుగుతున్నాయని అన్నారు. అధునాతనమైనయంత్రాలతో త్వరలో క్యాన్సర్ పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి సి.ఎస్.ఆర్.ఎం.ఓ డా.వెంకటేశ్వరరావు, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్, డా.సి.ఎస్.ఆర్.కె ప్రకాష్, సి.ఎస్.ఆర్.ఎం.ఓ డా. హేమనలిని, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ జెడ్పిటిసి చాంద్ భాషా కుటుంబాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బుధవారం పరామర్శించారు. బుధవారం కోట కందుకూరుకు వెళ్లి ఆమె చాంద్బాషా భార్య పిల్లలను ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వంభూమా కుటుంబం,మీకు అండ్డగా ఉంటుందని, మీ పిల్లల చదువులకయ్యే ఖర్చు మేము చూసుకుంటామని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ భరోసా ఇచ్చారు.

# ఉపాధి పని దినాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోండి



**ఓర్వకల్లు ,మేజర్ న్యూస్ :** మాత్మ గాంధీ జాతీయ ఉపాధి గ్రామీణ హామీ పని దినాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, ఏపిడి లక్ష్మన్న అన్నారు, బుధవారం మండల పరిధిలోని లొద్దిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ఉపాధి కూలీలతో మాట్లాడుతూ కూలీలు బతుకు తెరువు కోసం ఇతర గ్రామాలకు వలస వెళ్ళకూడదనే ఉద్దేశంతోనే ఉపాధి హామీ పథకం ఉద్దేశమనిగ్రామపంచాయతీకి ఆర్థిక సంవత్సరంలో లేబర్ బడ్జెట్ ద్వారా మంజూరు చేసిన మొత్తాన్ని, పని దినాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కుమార్ సాయినాథ్, సిఎల్ఆర్సి కోఆర్డినేటర్ ఎర్రమళ్ళ సాంకేతిక సహాయకులు మరియు క్షేత్ర సహాయకులు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ పాలనలో రాష్ట్ర అర్థిక వ్యవస్థ దివాలా

**టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి**



**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో గడిచిన జగన్ ఐదు సంవత్సరాల కాలంలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చివేశారనీ తెలుగు దేశం పార్టీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి విమర్శించారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రూ.10 లక్షల కోట్లు అప్పు చేసారని ఆరోపించారు. ఏడాదికి రూ 71వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లింపు భారం లక్షా 40 వేల కోట్లుచెల్లింపుభారంతో ఆర్థికవ్యవస్థ దివాళతీసింద న్నారు. ఈ ఆర్థిక భారం చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి ఒక గుదిబండలా మారింద న్నారు. జగన్ తనకున్న దనధాహంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మొత్తాన్ని కోలుకోలేని దెబ్బతీ శారని విమర్శించారు. జగన్ విలాసలకు, జల్సాలకుప్రభుత్వధనందుబారాచేశారని ఆరోపించారు.

# ఉపాధి పని దినాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోండి



**ఓర్వకల్లు ,మేజర్ న్యూస్ :** మాత్మ గాంధీ జాతీయ ఉపాధి గ్రామీణ హామీ పని దినాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, ఏపిడి లక్ష్మన్న అన్నారు, బుధవారం మండల పరిధిలోని లొద్దిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు ఉపాధి కూలీలతో మాట్లాడు తూ కూలీలు బతుకు తెరువు కోసం ఇతర గ్రామాలకు వలస వెళ్ళకూడదనే ఉద్దేశంతోనే ఉపాధి హామీ పథకం ఉద్దేశమనిగ్రామపంచాయతీకి ఆర్థిక సంవత్సరంలో లేబర్‌బడ్జెట్ ద్వారా మంజూరు చేసిన మొత్తాన్ని, పని దినాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఏపీఓ కుమార్ సాయినాథ్, సిఎల్ఆర్సి కోఆర్డినేటర్ ఎర్రమళ్ళ సాంకేతికసహాయకులు మరియు క్షేత్రసహాయకులుఉపాధిసిబ్బంది పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

■ స్కిల్ హబ్ కమిటీలకు కేటాయించిన లక్ష్యాలు పూర్తి చేయండి



వివిధ శాఖల అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఉపాధి అవకాశాలు కల్పించే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహర్ బాబు, లీడ్ జిల్లా మేనేజర్ రవీంద్రకుమార్, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగ అభివృద్ధికి ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి నూతన పరిశ్రమల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం కింద బ్యాంకులకు సిఫార్సు చేసిన అర్జీలను జాప్యం చేయకుండా నిధులను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎల్‌డిఎంను ఆదేశించారు. విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. జిల్లాలో స్కిల్‌హబ్స్, స్కిల్ కళాశాల ట్రైనింగ్స్, జాబ్ మేళాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి రైతును ఆదుకుంటాం : ఎమ్మెల్యే

■ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి



చెరువుల గురించి వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని చెరువుల ఆయకట్టు కింద సాగుచేసుకుంటున్న ప్రతి రైతుకు సాగునీరు అందించి ఆదుకుంటామని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం డోన్, ప్యాపిలి మండలాలలోని చెరువులను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాయలసీమను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో హంద్రీనీవా ద్వారా చెరువులకు నీరందించి రైతులను ఆదుకోవడం జరుగుతుందని, ప్రతి రైతు రెండు పంటలను సాగు చేసుకునే విధంగా చర్యలు చేపడుతామన్నారు. నియోజకవర్గంలో అబ్బిరెడ్డిపల్లె చెరువు, కొచ్చెర్వు గ్రామ చెరువు, దేవరబండ గ్రామ చెరువు, ప్యాపిలి మండలంలోని కలచట్ల చెరువు, వెంగళాంపల్లె చెరువులను ఆయన ఇరిగేషన్ అధికారులతో పరిశీలించి, అధికారులతో మాట్లాడి సాగుచేసుకునే ప్రతి రైతుకు సాగునీరందించేకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వై.నాగేశ్వరరావుయాదవ్, వలసల రామకృష్ణ, డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ లక్ష్మిసాగరం లక్ష్మిరెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు ఓబులాపురం శేషిరెడ్డి, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, ప్యాపిలి మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, కొచ్చెర్వు మల్లికార్జున, అశోక్, యాపదిన్నె రంగన్న, దేవరబండ వెంకటనారాయణ, చెరువు అధ్యక్షులు, కార్యదర్శులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మహిళా వెల్ఫేర్ సెక్రటరీ

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని అమరావతి నగర్‌లో 35వ వార్డులో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు సచివాలయ మహిళా వెల్ఫేర్ సెక్రటరీ పవిత్ర పేర్కొన్నారు. బుధవారం 35వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ అధ్యక్షతన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ, బాలికల తలిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రస్తుత నాగరిక ప్రపంచంలో బాలికలు తమ జీవితాన్ని వారి పిల్లల జీవితాలను తీర్చిదిద్దుకోవడానికి చదువు యొక్క అవసరాన్ని తెలియజేయడమే కాకుండా చిన్న వయస్సులో ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం వలన వచ్చే వివాహానంతరం సంసారం, సంతానం వల్ల కలిగే ఇబ్బందులు, తదితర విషయాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు టీచర్ ప్రసన్న కుమారి, ఎఎన్ఎం ఈరమ్మ, అంగన్‌వాడి సూపర్ వైజర్ వసంతమ్మ, సామాజిక కార్యకర్త, కవయిత్రి జంగం స్వయంప్రభ, అంగన్వాడి కార్యకర్తలు గ్రేసమ్మ, శ్యామల, పాదువు ఆర్జీలు ఫాతిమా, కళావతి, యశోద, షాబీర, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి సైడ్‌వాల్ కూలడానికి కూటమి ప్రభుత్వంలో అధికారుల నిర్లక్ష్యం

– మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని సలీంనగర్‌లో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి సైడ్‌వాల్ కూలడానికి కూటమి ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యమే కారణమని మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా అన్నారు. బుధవారం ఆమె మున్సిపల్ అధికారులతో వెళ్లి కూలిన బ్రిడ్జి సైడ్‌వాల్‌ను పరిశీలించారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ఆమె మండిపడ్డారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బ్రిడ్జి పక్కన డ్రైనేజీ కోసం మట్టిని త్రవ్వడంతో సైడ్ వాల్ కూలిపోయిందని ఇందుకు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని అక్కడి ప్రజలు తమకు తెలియజేశారని అన్నారు. బ్రిడ్జి కూలడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు కేవలం వైసీపీ ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డిపై బురద చల్లే ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు. స్వయంగా మున్సిపల్ అధికారులే మా తప్పిదం వల్లే బ్రిడ్జి సైడ్‌వాల్ కూలిపోయిందని తెలియజేశారని అన్నారు. తెలుగుదేశం నాయకులు నిజా నిజాలు తెలుసుకోకుండా వైసీపీపైపై, మాజీ ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేయడం సరైనది కాదని అన్నారు.



కూలిన బ్రిడ్జి సైడ్‌వాల్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా

## మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కులను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అందజేశారు. బుధవారం మహానంది మండలం మసీదు పురంకు చెందిన ఒంటెద్దు ఈశ్వరరెడ్డి రూ.31,800, నులకపెండనం హనుమంతు రూ.25 వేల, బుక్కాపురం గ్రామానికి చెందిన దాయాది మనోజ్‌కు రూ.60 వేల చెక్కుతో పాటు మండలంలో రూ.45 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ప్రమాద బాధితులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నరాల చంద్రమౌళీశ్వరరెడ్డి, మారెడ్డి సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

**నేడు మహానందికి ఎమ్మెల్యే రాక:** మహానంది మండలానికి శ్రీశైలం నియోజకవర్గ శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వస్తున్నట్లు టీడీపీ నాయకులు తెలిపారు. మహానంది క్షేత్రంలో స్వామి, అమ్మవార్ల దర్శనం అనంతరం మహానంది నుంచి ఎంసీ ఫారం వరకు రోడ్డు నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమం నిర్వహిస్తారని అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట వేసిన సీసీ రోడ్డును ప్రారంభిస్తారని అన్నారు.

## వెయ్యి లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

రాచర్ల ఎస్సై లక్ష్మణ్‌రావు



బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న పోలీసులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అలే బాద్‌తాండ గ్రామ సమీపంలోని కొండల్లో సారాను తయారు చేస్తున్న సారా కేంద్రాలపై బుధవారం రాచర్ల ఎస్సై లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడులలో సారాకు విని యోగించే వెయ్యి లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసినట్లు ఎస్సై లక్ష్మణ్‌రావు తెలిపారు.

## జగన్ జల్సాల వల్లే.. రాష్ట్రం దివాలా తీసింది – ఎమ్మెల్యే



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో జగన్ రెడ్డి చేసిన జల్సాలు, విలాసాలు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి దివాలా తీసేలా చేసిందని శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం వెల్పనూరులోని తన స్వగృహంలో పాత్రికేయులతో మాట్లాడారు. జగన్ వైసిపి ప్రభుత్వ హాయంలో సుమారు పది లక్షల కోట్ల అప్పులు చేశారని, దీంతో ఏడాదికి 71 వేల కోట్లు అసలు వడ్డీ చెల్లింపు భారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై పడిందన్నారు. దీని వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాలా తీసిందని, గడిచిన 7 నెలల్లో ఆరోగ్య శ్రీ , ధాన్యం బకాయిలు, ఫీజు రీయంబర్స్‌మెంట్, లాంటి జగన్ ప్రభుత్వం బకాయిలు రూ. 22వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లిందని , నేడు రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టని స్థితి ఏర్పడిందన్నా రు. జగన్ చేసిన అప్పులు, కూటమి ప్రభుత్వానికి గుదిబండలా మారిం దన్నారు.ఒక్క బకాయి రూపంలోనే నాటి జగన్ ప్రభుత్వం రూ 1.40 లక్షల కోట్లు పెండింగ్‌లో పెట్టిందని, ఈ స్థాయిలో గత ప్రభుత్వాలు బకాయిలు పట్టలేదన్నారు. తెచ్చిన అప్పులు రాష్ట్ర సంపదను పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం వంటి వాటిపై పెట్టకుండా జగన్ రెడ్డి జల్సాలకు, విలాసాలకు రాష్ట్ర ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేశారని విమర్శించారు. ఐదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని జగన్ రూ. 8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని అన్నారు. భూకేటా యింపులు, గనుల తవ్వకాలు, సోలార్ పార్కు అనుమతులు ఇలా ప్రతి దానిలో అశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టుపెట్టిన ఘనుడు జగన్ అని అన్నారు. టిడిఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోళ్లు, రేషన్ బియ్యం చేతివాటం, చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్ల వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.